## పాఠము- 31

# అల్లాహ్‌ను ప్రేమించుట - ధర్మమునకు పునాది

అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధముగా ప్రబోధించెను:

وَمِنَ النَّاسِ مَن يَتَّخِذُ مِن دُونِ اللَّهِ أَندَادًا يُحِبُّونَهُمْ كَحُبِّ اللَّهِ

"కొంతమంది అల్లాహ్‌కు సాటి మరియు భాగస్వాములను కల్పిస్తారు. అల్లాహ్‌ని ప్రేమించవలసిన విధముగా వారిని ప్రేమిస్తారు."

قُلْ إِن كَانَ آبَاؤُكُمْ وَأَبْنَاؤُكُمْ وَإِخْوَانُكُمْ وَأَزْوَاجُكُمْ وَعَشِيرَتُكُمْ
وَأَمْوَالٌ اقْتَرَفْتُمُوهَا وَتِجَارَةٌ تَخْشَوْنَ كَسَادَهَا وَ
مَسَاكِنُ تَرْضَوْنَهَا أَحَبَّ إِلَيْكُم مِّنَ اللَّهِ وَرَسُولِهِ وَجِهَادٍ فِي سَبِيلِهِ
فَتَرَبَّصُوا حَتَّىٰ يَأْتِيَ اللَّهُ بِأَمْرِهِ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الْفَاسِقِينَ ﴿٢٤﴾

"(ప్రవక్తా!) ఇలా పలుకుము: ఒకవేళ మీ తల్లిదండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ బంధువులు, మీరు సంపాదించిన ఆస్తులు, మందగిస్తాయేమో అని మీరు భయపడే మీ వ్యాపారాలు, మీకు ఇష్టమైన మీ గృహాలు, అల్లాహ్‌కంటే, ఆయన ప్రవక్త కంటే, ఆయన మార్గంలో జిహాద్ చేయుటకంటే మీకు ఎక్కువ ప్రియమైనచో అల్లాహ్ తన తీర్పును ఇచ్చేవరకు నిరీక్షించండి. అల్లాహ్ దోషులకు సన్మార్గము చూపడు." *(9:24)*

హజరత్ అనస్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించెను: "మీరు

నన్ను మీ సంతానముకంటే, తల్లిదండ్రులందరికంటే ప్రియతమునిగా గ్రహించే వరకూ నిజమైన విశ్వాసులు కాజాలరు.'' *(బుఖారి, ముస్లిం)*

మూడు సుగుణములు ఎవరి వద్ద ఉండునో వారు విశ్వాస తియ్యదనము పొందుదురు.

1. అల్లాహ్ ప్రవక్తను అందరికంటే ప్రియతములుగా గ్రహించినవాడు.
2. స్వచ్ఛముగా అల్లాహ్ కొరకు వేరే వారిని ప్రేమించువాడు.
3. అల్లాహ్ అతనిని అవిశ్వాసము నుండి రక్షించినప్పుడు అగ్నిలో ప్రవేశించుటకు అయిష్టపడునట్లుగా అతడు కుఫ్ర్(అవిశ్వాసమున) కు అయిష్ట పడువాడు.

ఇబ్నె జరీర్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి అల్లాహు అన్హుమా) ప్రవక్త (సఅసం) ఉల్లేఖనాన్ని ఈ విధముగా పొందుపరచెను: ''ఎవరైతే స్వచ్ఛముగా అల్లాహ్ ఇష్టపడుట కొరకు వేరే వారిని ప్రేమించునో, (చెడుల కారణముగా) అసహ్యించు కొనునో, స్నేహం చేయునో, చెడుల కారణముగా విభేదించినచో నిశ్చయముగా అల్లాహ్ స్నేహం వాటి వలననే ప్రాప్తించును.'' ఎవరూ ఈ పై విధానములతో తప్ప నిశ్చిత విశ్వాసము పొందజాలరు, వారు ప్రార్థనలు చేయు నప్పటికీ, ఉపవాసములు ఉండునప్పటికీ చాలా మంది తన స్నేహం ప్రపంచ విషయాల కారణముగా పెంచుకొందురు. ఈ స్నేహం వారికి లాభ దాయకము కాదు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి అల్లాహు అన్హు) వాక్యము (2:166) ''వారి సత్‌సంబంధాలు తెగిపోవును'' ను విశదీకరిస్తూ ఈ విధముగా తెలిపెను: ఇచ్చట సత్‌సంబంధాలు అంటే, వారి స్నేహము, ప్రేమ, వారి సాధనముల సంబంధాలు అని అర్థము.

## దీనిలో 11 ప్రకరణములు కలవు

1. వాక్యము (2:165) అర్థము (అవిశ్వాసులు అల్లాహ్‌ను కాదని వేరే వారిని ప్రేమించుట) గురించి తెలుపబడెను.

2. వాక్యము (9:24) అర్థము (అల్లాహ్ ప్రవక్తతో కాకుండా వేరే వాటిని ప్రేమించుట వలన కలుగు ప్రతిఫలము) తెలుపబడినది.

3. తమ ప్రాణము, సంతానము, సంపద అన్నింటికంటే ఎక్కువగా ప్రవక్తను ప్రేమించవలయును.

4. కొన్ని సమయములలో విశ్వాసము కోల్పోవుట అంటే పూర్తిగా అవిశ్వాసి అయినట్టు అర్థము కాదు.

5. విశ్వాస తియ్యదనము కొన్ని సమయములలో తెలియును.

6. నాలుగు మనసుకు సంబంధించిన కార్యముల కారణముగా మానవుడు అల్లాహ్ ప్రేమను పొందగలడు. అవి లేకుండా విశ్వాస రుచిని పొంద జాలడు.

7. సాధారణంగా ప్రజల మధ్య స్నేహం ప్రాపంచిక ప్రయోజనాల నిమిత్తమే ఉంటుందని ప్రవక్త సహచరులు గ్రహించారు.

8. ప్రళయ దినాన వారి సంబంధాలన్నీ తెగిపోవునని తెలుపుటను గ్రహించ వలెను.

9. అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించువారిలో కొంతమంది అల్లాహ్‌ను అమితముగా ప్రేమించెదరు.

10. వాక్యము (9:24)లో తెలిపినట్లు అవి అల్లాహ్ కంటే ప్రియమైనవైతే వారు నష్టము భరించుటకు సిద్ధపడవలెను.

11. ఎవరైనా తన నిరాధారమైన విగ్రహమును అల్లాహ్‌ను ప్రేమించినట్లు ప్రేమించిన యెడల అది షిర్క్ అగును.